విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా

గురువారం 19, డిసెంబరు -2024 4 పేజీలు

వెంకటాపురంలో జికా వైరస్ కలకళలం..గ్రామంలో రాష్ట్ర బృందం పర్యటన

విశాలాంధ్ర -మర్రిపాడు : మండల పరిధిలోని వెంకటాపురం గ్రామం లో జికా వైరస్ కలకలం రేపింది. గ్రామానికి చెందిన బద్దల నాగరాజు, కళ్యాణి దంపతులకు సుబ్బరాయుడు (6) గత 15రోజుల వైరల్ జ్వరంతో బాధపడుతున్నాడు. అయితే పలుమార్లు మర్రిపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కి తీసుకొని వెళ్లి చూపించినా జ్వరం నయం కాకపోవడం, పలుమార్లు ఫిడ్స్ రావడం తో వైద్యాధికారి సూచనల మేరకు తల్లిదండ్రులు నెల్లూరు లోని ఓ ప్రవేట్ హాస్పిటల్ కి తరలించారు. అక్కడా బాలుడికి నయం కాని పరిస్థితి ఎదురైంది. తదనంతరం కుటుంబ సభ్యులు చెన్నై లోని బేబీ హాస్పిటల్ కు తరలించారు. వైరల్ ఫీవర్ తగ్గకపోవడం తో జికా వైరస్ అని నెల్లూరు వైద్యులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. సమాచారం తో జిల్లా యంత్రాగం వెంకటాపురం గ్రామం లో వైద్య శిబిరం ఏర్పాటు చేసి వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. జికా వైరస్ అనుమానం తో బుధవారం రాష్ట్ర మలేరియా డిప్యూటీ డైరెక్టర్ రామనాద్, %ఎష్ట్రశీ% అధికారిని మౌనిక, రాష్ట్ర వైద్య స్టేట్ కన్సల్టెంట్ కొండారెడ్డి బృందం గ్రామం లో పర్యటించి వివరాలు సేకరిస్తున్నారు. ఈ సందర్భంగా

2

జిల్లాలో సాగునీటి సంఘాల ఎన్నికలు విజయవంతం : మంత్రి ఆనం

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : జిల్లాలో సాగునీటి సలహా సంఘాల ఎన్నికలను పారదర్శకంగా, సమర్థ వంతంగా నిర్వహించామని రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి అన్నారు. బుధవారం ఉదయం నెల్లూరు నగరంలోని క్యాంపు కార్యాలయంలో ఇరిగేషన్ అధికారులతో కలిసి సాగునీటి సంఘాల ఎన్నికల విజయవంతంపై ఆత్మకూరు నియోజకవర్గ సాగునీటి సంఘాల అధ్యక్షులు, ఉపాధ్యక్షులతో మంత్రి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పాత్రికేయులతో మాట్లాడుతూ జిల్లాలో అందరి సహ కారంతో సాగునీటి ఎన్నికలను సమర్థవంతంగా నిర్వ హించామని, జిల్లా వ్యాప్తంగా అన్ని సాగునీటి సంఘాలు ఏకగ్రీవమైనట్లు చెప్పారు. రైతులంతా ఏకపక్షంగా ఎన్‌డిఎ కూటమి ప్రభుత్వం పక్షాన నిలిచారని, తమ ప్రభుత్వం పట్ల అపూర్వ విశ్వాసం, ప్రగాఢ నమ్మకం చూపిన రైతన్నలకు మంత్రి ప్రత్యేక ధన్యవాదాలు తెలి పారు. ఎన్ని కైన సభ్యులందరూ ఐకమత్యంగా వ్యవ సాయపనులకు

2

నెల్లూరు జిల్లాలో రహదారుల అభివృద్ధికి సహకరించండి

కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీకి ఎంపీ వేమిరెడ్డి విజ్ఞప్తి



విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: నెల్లూరు జిల్లాలో రహదారుల అభివృద్ధే ధ్యేయంగా నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి కృషి చేస్తున్నారు. జిల్లాలో రహదారులకు సంబంధించి పలు అంశాలను కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ దృష్టికి తీసుకువెళ్లారు. జిల్లాలో జాతీయ రహదారుల అభివృద్ధికి కృషి చేయాలని వినతి సమర్పిం చారు. ఎంపీ వేమిరెడ్డి వినతులపై సానుకూలంగా స్పందించిన కేంద్రమంత్రి.రహదారుల అభివృద్ధికి కృషి చేస్తామని స్పష్టం చేశారు. కావలి పట్టణం పశ్చిమం వైపు బైపాస్ ఏర్పాటు చేయండి.,కావలి నియోజకవర్గం కావలి మండలంలో 2 లక్షలకు పైగా జనాభా నివసిస్తు న్నారన్నారు. సమీప మండలాల్లో మరో 3 లక్షల జనాభా నివసిస్తున్నారని ఎంపీ వేమిరెడ్డి కేంద్రమంత్రికి వివరిం చారు. ప్రజలు తమ వివిధ అవసరాల నిమిత్తం కావలి పట్టణానికి వస్తుంటారని, దాంతో పాటు కావలి టౌన్ గుండా భారీ వాహనాల రాకపోకలు విపరీతంగా పెరిగా యన్నారు. దాంతో టౌన్‌లో ట్రాఫిక్ స్తంభించిపోవడంతో స్థానిక ప్రజలు, టౌన్‌కు వచ్చే సమీప గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. ఈ సమస్యకు పరిష్కారంగా యన్.హెచ్ -16 నుండి కావలి-దుత్తలూరు రహదారిని ఎన్‌హెచ్-167 బీజీ వద్ద) అనుసంధానిస్తూ కావలి టౌన్‌కి పశ్చిమాన ఒక బైపాస్ ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు. అలాగే కావలి దుత్తలూరు రోడ్డు పనులు వేగవంతం చేయండి.అలాగే దుత్తలూరు (ఎన్‌హెచ్-167 బీజీ జంక్షన్ వద్ద) నుండి కావలి వద్ద ఎన్-16లో కలిపేలా నిర్మిస్తున్న రహదారిపనులు నత్త నడకన సాగుతున్నా యని కేంద్రమంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. ఎన్‌హెచ్-167 బిజీకి 101 కి.మీ పశ్చిమం వైపున కావలి పట్టణం ఎంట్రన్స్ నుండి ఎన్‌హెచ్-167 బిజీ లో కొన సాగుతున్న పనిలో డ్రైన్ నుండి డ్రెయిన్ వరకు తప్పని సరిగా సీసీ పేవర్ వేయించాలని కోరారు. దీనివల్ల ప్రజ లకు అసౌకర్యం తగ్గి ప్రమాదాలు నివారించే వీలుం టుందని వివరించారు. కాబట్టి రహదారి పనులను వేగవంతం చేసేలా సంబంధిత అధికారులకు తగిన ఆదేశాలు జారీ చేయాలని విజ్ఞప్తి చేశారు.
అలాగే డ్రెయిన్ టు డ్రెయిన్ వరకు సీసీ పేవర్‌ను అందించే పనిని మంజూరు చేయాలని కోరారు. దీనికి

2

విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు :కలెక్టర్

- జిజిహెచ్ సూపరింటెండెంట్ పనితీరుపై కలెక్టర్ అసంతృప్తి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు:నెల్లూరు ప్రభుత్వ ప్రధాన హాస్పిటల్ కమిటీ సమావేశం బుధవారం వాడి వేడిగా సాగింది. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ ఆనంద్ హాజరయ్యారు.హాస్పిటల్ కి సంబంధించిన కొంత మంది హెచ్వోడీలు సమగ్ర రిపోర్టుతో రాకపోవడంతో కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పేద ప్రజలకు సేవలు అందిం చడంలో నిర్లక్ష్యం వహించే అధికారులు, డాక్టర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు నెల్లూరు ప్రభుత్వ ప్రధాన హాస్పిటల్ సూపరింటెండెంట్ పనితీరుపై అసం తృప్తి వ్యక్తం చేశారు. ఆయనపై క్రమశిక్షణ చర్యలు తీసు కోవాలని ఈ సందర్భంగా కలెక్టర్ డిఆర్ఓ కు ఆదేశాలు జారీ చేశారుతొలుత నూతనంగా ఎంపికైన ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు మడపర్తి శ్రీనివాసులు, వీర బ్రహ్మారెడ్డి, సయ్యద్ అబీదా సుల్తానా, దార్ల మల్లిఖార్జున్, మొగరాల సురేష్ తదితరులను ఆసుపత్రి సూప రింటెండెంట్ డాక్టర్ సిద్దా నాయక్ పరిచయం చేశారు. ఈ సందర్భంగా జిల్లా

2

రెవెన్యూ వసూళ్లు వేగవంతం - కమిషనర్ సూర్య తేజ ఆదేశం

విశాలాంధ్ర - నెల్లూరు టౌన్ :నగరపాలక సంస్థకు చెల్లించాల్సిన ఆస్తి పన్ను, ఖాళీ స్థలాల పన్ను, తాగు నీటి కుళాయి పన్నుల వసూళ్లను డివిజన్ల వారీగా వేగవంత చేయాలని కమిషనర్ సూర్య తేజ అధికారులను ఆదేశించారు. పారిశుధ్య నిర్వహణ పనుల పర్యవేక్షణలో భాగంగా స్థానిక మూడవ డివిజన్ వెంగళ్ రెడ్డి నగర్ తదితర ప్రాంతాలలో కమిషనర్ బుధవారం పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రణాళిక బద్దంగా పన్నుల వసూళ్ల ప్రక్రియను పూర్తి చేయాల న్నారు. డివిజన్ పరిధిలోని అన్ని ఖాళీ స్థలాలను గుర్తించి వాటి యజమానులకు నోటీసులను జారీ చేయాలని సూచించారు. మొండి బకాయి దారులను, అనధికార కుళాయి కనెక్షన్లు కలిగిన వారిని గుర్తించి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనధికార భవన నిర్మాణాలు, అనుమతులు లేకుండా ఎలాంటి కట్టడాలు జరగకుండా పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని, నిబంధనలు ఉల్లంఘించిన భవనాలకు నోటీసులు జారీ చేయాలని కమిషనర్ ఆదేశించారు. స్థానికంగా ఉన్న డ్రైన్ కాలువల నిర్మాణం, రోడ్ల మరమ్మత్తు పనులు వేగవంతం అయ్యేలా చర్యలు తీసుకోవాలని కమిషనర్ సూచించారు. స్థానికంగా ఉన్న వీధి కుక్కలను గుర్తించి వాటికి వాక్సినేషన్ శస్త్ర చికిత్సలు చేయించి తిరిగి జనావాసాల్లోకి విడిచిపెట్టాలని, పశువులు రోడ్లపై సంచరించకుండా చర్యలు తీసుకోవాలని, పందులు జనావాసాలలో తిరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ ప్రజారోగ్య శాఖ, ఇంజనీరింగ్ విభాగం అధికారులు, పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు, రెవెన్యూ విభాగం అధికారులు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

భూములు కోల్పోయిన రామాయపట్నం రైతులకు సరైన పరిహారం ఇవ్వాలి

రాళ్లపాడు ప్రాజెక్టు కుడి కాలువ మరమ్మత్తులు పూర్తిచేసి రైతాంగానికి నీరందివ్వాలి

కందుకూరు నియోజకవర్గ అభివృద్ధి మండలి కమిటీ డిమాండ్

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : స్థానిక మాజీ శాసనసభ్యులు శివరాం బిల్డింగ్ వద్ద కందుకూరు నియోజకవర్గ అభివృద్ధి మం డలి కమిటీ సమావేశమై పలు అంశాలపై తీర్మానాలను ఆమో దించారు. కందుకూరు నియోజకవర్గం అభివృద్ధి మండలి చైర్మన్ దివి.శివరాం అధ్యక్షతన జరిగిన సమావేశంలో రామాయపట్నం పోర్టు మరియు సోలార్ ప్రాజెక్టుకు భూములు ఇచ్చిన రైతులకు పూర్తిపరిహారం వెంటనే అందించాలని డిమాండ్ చేస్తూ తీర్మానం చేయడం జరిగినది. భూములు కోల్పోయిన రైతులు పరిహారం అందక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. అధికారులు భూములకు సంబంధించిన రెవెన్యూ రికార్డులలో ఏవైనా సమస్యలు ఉంటే సరిచేసి రైతులను ఆదుకోవాల్సిన అవసరం ఉందని ఈ సంద ర్భంగా అభిప్రాయపడ్డారు. పరిహారం అందక ఆత్మహత్మ చేసేసుకున్న రైతు కుటుంబానికి అందవలసిన అన్నిరకాల బెనిఫిట్స్ అందించి ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.రాళ్లపాడు రైతాంగం ఎదుర్కొంటున్న నీటి సమస్యపై జిల్లా ఉన్నత స్థాయి అధికారులు జోక్యం చేసుకొని కుడి కాలువ మరమ్మత్తులను త్వరి తన పూర్తి చేసి రైతాంగం పంటకు నీరు అందించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే నారుమల్లు ఎండిపోతూ దుక్కులు దున్నుకునే దానికి,పైరు వేసుకునే దానికి నీరు అందక కుడి కాలవ రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మరమ్మత్తులు అయ్యేనాటికి ప్రత్యానమాయ మార్గాల ద్వారా నీరును విడుదల చేయాలని నారుమల్లు ఎండిపోకుండా తగిన నీటిని విడుదల చేయాలని కోరారు.
బైపాస్ విస్తరణలో భూములు కోల్పోయిన దళిత రైతులకు పరిహారం అందించాలని కోరారు. పై సమస్యలపై కందుకూరు డివిజన్ సబ్ కలెక్టర్ ను శుక్రవారం అభివృద్ధి మండలి కమిటీ కలసి వినతి పత్రం ఇవ్వనున్నది ఈ కార్యక్రమంలో సభ్యులు అందరూ హాజరుకావాలని కోరారు.సమావేశంలో చైర్మన్ దివి. శివరాం, ఉపాధ్యక్షులు పాలేటి కోటేశ్వరరావు(%లాఖ%), కార్యదర్శి నేతి మహేశ్వరరావు, సహాయ కార్యదర్శి బూసి.సురేష్ బాబు గౌరవ సభ్యులు పొడపాటి శ్రీనివాసులు, తోకల వెంకటేశ్వర్లు, రేణమాల అయ్యన్న, చీతిరాల గోపాల్, చింతరబోయిన నరేష్, సంఘా రామ్, అధికార ప్రతినిధి ముప్పవరపు కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

వెంకటాపురంలో జికా వైరస్ కలకళలం..గ్రామంలో రాష్ట్ర బృందం పర్యటన

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్ర మలేరియా డిప్యూటీ డైరెక్టర్ రామనాద్ మాట్లాడుతూ వైద్య బృందం ప్రతి ఇంటికి వెళ్లి దోమలు బారిన పడకుండా ప్రజలకు అవగాహన కల్పిస్తూ జాగ్రత్త లు తీసుకోవాలని తెలియ జేస్తున్నారని చెప్పారు. ఎటువంటి అపోహలు నమ్మొద్దని,వైద్య సిబ్బంది అందుబాటులో ఉంటారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా వైద్య అధికారులు, మర్రిపాడు వైద్యాదికారి గోపినాథ్, సిబ్బంది పాల్గొన్నారు.

నెల్లూరు జిల్లాలో రహదారుల అభివృద్ధికి సహకరించండి

(మొదటి పేజీ తరువాయి)

సాను కూలంగా స్పందించిన కేంద్రమంత్రి తప్పకుండా ఏర్పాటు చేస్తామని స్పష్టం చేశారు. రామాయపట్నం పోర్టుకు రహదారిని విస్తరించండి.జిల్లాలో రాజుపాలెం నుంచి అల్లూరు మీదుగా రామాయపట్నం ఓడరేవు, జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ మీదుగా ఎన్‌హెచ్ వరకు ఉన్న ఆర్ ఆర్‌అండ్‌బి రహదారిని ఎన్‌హెచ్ వరకు సి ఆర్‌ఐఎఫ్ కింద అప్‌గ్రేడ్ చేయాలని కేంద్రమంత్రికి ఎంపీ వేమిరెడ్డి విన్నవించారు. ఈ రహదారి ఏర్పడితే రామాయపట్నం ఓడరేవు, జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ నుంచి ఎన్‌హెచ్-16 కి లాజిస్టిక్ ఎగుమతులు సులభతరం అవుతాయని వివరించారు. అలాగే జిల్లా తీరప్రాంత గ్రామాలలో నివసించే మత్స్యకారులకు రవాణా సౌకర్యం మెరుగుపడి ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ విషయమై స్పందించిన కేంద్రమంత్రి.. రహదారి విస్తరణపై పరిశీలించిచర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

ఎంపీ వేమిరెడ్డితో ఇండియన్ ఫారెస్ట్ సర్వీస్ అధికారులు

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని ఇండియన్ ఫారెస్ట్ సర్వీసెస్‌కు ఎంపికైన తెలుగు అధికారులు ప్రత్యేకంగా కలిశారు. ఢిల్లీలోని పార్లమెంట్‌లో ప్రత్యేక శిక్షణ కార్యక్రమంలో వారు పాల్గొంటున్నారు. శిక్షణలో భాగంగా ఎంపీ వేమిరెడ్డిని కలిసిన సదరు అధికారులుఆయనతో భేటీ అయి మాట్లాడారు.పార్లమెంట్‌కు సంబంధించి విధివిధానాలు, క్రమశిక్షణ, ఇతర అంశాలపై వారికి దిశానిర్దేశం చేశారు. పార్లమెంట్ లో తన అనుభవాలను సదరు అధికారులకు ఆయన ప్రత్యేకంగా తెలిపారు. తన విలువైన సలహాలు, సూచనలను అందించారు. భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి వారు ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. ఎంతో విలువైన సూచనలు సలహాలు అందించిన ఎంపీ వేమిరెడ్డికి వారు ధన్యవాదాలు తెలిపారు.

డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తం.!

విశాలాంధ్ర -మనుబోలు :మనుబోలు మం డలం పడమట వీరంపల్లి అరుంధతి వాడలో డ్రైనేజ్ వ్యవస్థ అస్తవ్యస్తంగా తయారైంది. డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేక మురికి నీరు రోడ్డుపై ప్రవహిస్తోంది డ్రైనేజీ వ్యవస్థ పై ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాల్సిన అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని విమర్శలు వస్తున్నాయి. సీజనల్ వ్యాధులు వస్తాయేమోనని స్థానిక ప్రజలు భయ పడుతున్నారు. అసలే వర్షాకాలం పైగా మురికి నీరు వీధుల్లో ప్రవహిస్తుంటే ప్రజలు భయభ్రాం తులకు గురవుతున్నారు. ఇప్పటికే గ్రామాల్లో డెంగ్యూ టైఫాయిడ్ మలేరియా వంటి జ్వరాలు,తమకు తమ పిల్ల లకు ఎక్కడ సోకుతాయోనని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. డ్రైనేజ్ కాలువలు గత కొద్ది రోజులుగా శుభ్రం చేయడం లేదని స్థానిక ప్రజలు ఆరోపణలు చేస్తున్నారు. ఎక్కడపడితే అక్కడ మురికి నీరు నిలబడి ప్రజల రాకపోకలకు అసౌ కర్యం కలిగిస్తోందని వాపోతున్నారు. ఇకనైనా మండల యంత్రాంగం స్పందించి అస్తవ్యస్తంగా ఉన్న డ్రైనేజీ వ్యవస్థను బాగు చేసేందుకు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు :కలెక్టర్

(మొదటి పేజీ తరువాయి)

కలెక్టర్ మాట్లాడుతూ గత సమావేశం తర్వాత ఆరోగ్యశ్రీ విభాగంలో మెరుగైన ఫలితాలు సాధించామన్నారు. ఇందుకు కృషి చేసిన వైద్యులు, ఇతర సిబ్బందికి తన అభినందనలన్నారు. ఇదే స్ఫూర్తితో ఇతర అన్ని విభాగాల్లో మెరుగైన ఫలితాలు సాధించి, అంతిమంగా ప్రజలకు అత్యున్నత వైద్య సేవలు అందించాలన్నారు. ఈ సందర్భంగా పరిపాలనాపరమైన లోపాలను సరిదిద్దుకోకపోతే ఆసుపత్రి సూపరింటెండెంట్ పై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సమావేశంలో అనుమతులిచ్చిన పనులను వెంటనే పూర్తి చేయాలన్నారు. ఆసుపత్రిలోని వివిధ విభాగాల అధిపతులు పరస్పర అవగాహనతో ఆయా విభాగాల అవసరాల గురించి ప్రాధాన్యతా క్రమంలో జాబితా తయారు చేయాలన్నారు. అప్పుడే అనుమతులు ఇచ్చేందుకు కమిటీకు అవకాశం ఉంటుందన్నారు. ఫిజియోథెరపీ విభాగంలో అవసరమైన పరికరాలు, ఇతర సేవల గురించి వెంకటాచలంలోని కేంద్ర ప్రభుత్వ సంస్థ కాంపోజిట్ రీజినల్ సెంటర్ తో సంప్రదించాలన్నారు. అదేవిధంగా ఓపి విభాగంలో రోగి ఆసుపత్రికి వచ్చినప్పటి నుండి తిరిగి ఆరోగ్యంగా వెళ్లునంత వరకు ప్రతి ప్రక్రియను ఆన్లైన్లో నమోదు చేసేందుకు "ఈ-హాస్పిటల్ " ను పగడ్బందీగా నిర్వహించాలన్నారు. ఇందుకు అవసరమైన మైక్రో ప్లానింగ్ ను వెంటనే తయారుచేసి సమర్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. డిజిటలైజేషన్ ప్రక్రియ పూర్తయితే రోగులకు మెరుగైన సేవలు అందించేందుకు అవకాశం ఉంటుందన్నారు. దాని ద్వారా ఆయుష్మాన్ భారత్ అభా ఐడి రిజిస్ట్రేషన్ లను పరిశీలించే అవకాశం ఉంటుందన్నారు. ఈ సమావేశంలో ఎ సి ఎస్ ఆర్ వైద్య కళాశాల ప్రిన్సిపల్ ఎస్ వి వి రాజ మన్నార్, డిసిహెచ్‌ఎస్ డాక్టర్ రమేష్ నాథ్, జనరల్ మెడిసిన్, ఆర్థోపెడిక్ విభాగాధిపతులు డాక్టర్ నరేంద్ర, డాక్టర్ మస్తాన్ భాషా, ఇతర వైద్యులు పాల్గొన్నారు.

జిల్లాలో సాగునీటి సంఘాల ఎన్నికలు విజయవంతం : మంత్రి ఆనం

(మొదటి పేజీ తరువాయి)

సాగునీటిని వినియోగించుకోవాలి మం త్రి ఆనం పిలుపునిచ్చారు. జిల్లాలో 3649 సాగునీటి సంఘాలకు నోటీఫికేషన్ ఇవ్వగా 3553 సంఘాలకు ఎన్నికలు పూర్తయ్యాయన్న మంత్రి, మిగిలిన ఖాళీలను కూడా ఆసక్తి గల రైతులతో కలెక్టర్ ఆధ్వర్యంలో నామినేటెడ్ చేస్తామని చెప్పారు. అలాగే సోమశిల, పెన్నాడెల్టా, కనుపూరు కాలువ, గండిపాలెం, రాళ్లపాడు, వి.ఆర్.కోట ప్రాజెక్టు కమిటీలకు ఈనెల 21న అధ్యక్షులు, ఉపాధ్యక్షులను ఎంపిక చేస్తామని మంత్రి చెప్పారు. ఈ ఎన్నికలు రాష్ట్ర ప్రభుత్వ సమర్ధ పాలనాదక్షతకు నిదర్శనంగా మంత్రి పేర్కొన్నారు. ఐదేళ్ల సుదీర్ఘ ప్రయాణం తర్వాత రైతుల భూములు పచ్చతోరణంతో కళకళలాడనున్నాయని, చివరి ఆయకట్టు వరకు సాగునీటని అందించడమే తమ ప్రభుత్వ ప్రధాన సంకల్పంగా మంత్రి చెప్పారు. ఆత్మకూరు నియోజకవర్గంలో 74 నీటి సంఘాలకు 74 మంది అధ్యక్షులు, 74 మంది ఉపాధ్యక్షులు ఎన్నికైనట్లు మంత్రి చెప్పారు. మిగిలిన ఖాళీలను కూడా కలెక్టర్ ఆధ్వర్యంలో నామినేటెడ్ చేస్తామన్నారు. సాగునీటి సంఘాల ఎన్నికలపై ప్రతిపక్షం ఆరోపణలు అర్ధరహితమన్నారు. గత ప్రభుత్వ హయాంలో సాగునీటి సంఘాలకు ఎన్నికలు నిర్వహించే ధ్యైర్యం కూడా చేయలేదని మంత్రి మండిపడ్డారు. రైతుల పట్ల గత ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదన్నారు. సాగునీటి ప్రాజెక్ట్ లను పూర్తిగా నిర్వీర్యం చేసిందన్నారు. సోమశిల ప్రాజెక్ట్ దెబ్బతినడానికి కారణం గత ప్రభుత్వమేనన్నారు.కనీసం మరమ్మతు పనులకు కూడా నిధులు విడుదల చేయలేదన్నారు. అన్నమయ్య ప్రాజెక్ట్ గేట్ల గ్రీసు కోసం రూ. 7 కోట్లు అడిగితే పైసా ఇవ్వలేదన్నారు. ఫలితంగా అన్నమయ్య ప్రాజెక్ట్ తెగిపోయిందన్నారు. సోమశిల హైలెవల్ కెనాల్స్ పట్టించుకోలేదన్నారు. తమ ప్రభుత్వ హయాంలో సోమశిల, హైలెవల్ పనులు మొదలయ్యాయయని చెప్పారు. సోమశిలలో వరదల్లో కొట్టుకుపోయిన సోమేశ్వరాలయాన్ని కూడాసుమారు9 కోట్లతో పున:నిర్మిస్తున్నామని చెప్పారు. ఇటీవలే శృంగేరి పీఠాధిపతి వారు సోమేశ్వరాలయ నిర్మాణానికి భూమి పూజ చేశారని మంత్రి చెప్పారు. గత ప్రభుత్వం పూర్తిగా ప్రాజెక్టులను గాలికొదిలేసిందని, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ ఆధ్వర్యంలో తమ ప్రభుత్వం సాగునీటి రంగానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని మంత్రి చెప్పారు. పెండిరగ్ పనులను ఒక్కొక్కటిగా పూర్తి చేస్తున్నట్లు చెప్పారు. నదుల అనుంధానం చేసి రైతాంగానికి పుష్కలంగా సాగు నీరు అందించేందుకు ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యాచరణతో ఆలోచన చేస్తున్నట్లు చెప్పారు. అనంతరం ఆత్మకూరు నియోజకవర్గానికి చెందిన సాగునీటి సంఘాల అధ్యక్షులు, ఉపాధ్యక్షులతో మంత్రి పలు అంశాలను చర్చించారు. నియోజకవర్గంలో పార్టీ సభ్యత్వ నమోదును 89వేలు పూర్తిచేశారని, మరింత వేగంగా నమోదును పూర్తి చేయాలని సూచించారు. సాగునీటి సంఘాల సభ్యులతో కలిసి అన్ని సాగునీటి ప్రాజెక్టులను పరిశీలిస్తానని, పెండింగ్ పనులు పూర్తి చేసేందుకు చర్యలు చేపడ్తామని మంత్రి చెప్పారు.

జికా వైరస్ లక్షణాలు గల బాలుడికి మెరుగైన చికిత్స: మంత్రి ఆనం

మర్రిపాడు మండలం వెంకటాపురం గ్రామంలో ఒక బాలుడికి జికా వైరస్ లక్షణాలు బయటపడడంతో ఆ బాలుడికి వైద్యపరంగా అన్ని చర్యలు తీసుకుంటున్నామని, మెరుగైన వైద్యచికిత్స కోసం చెన్నైలోని సూపర్ స్పెషాలిటీ వైద్యశాలకు తరలించినట్లు మంత్రి ఆనం రామనారాయణరెడ్డి వెల్లడిరచారు. వెంకటాగ్రామంలో ప్రముఖ వైద్యులతో కూడిన బృందాలతో సర్వే చేపట్టి పరీక్షలు చేపడుతున్నామన్నారు. గ్రామంలో పారిశుద్ధ్య కార్యక్రమాలు ముమ్మరం చేసినట్లు మంత్రి చెప్పారు.ఈ సమావేశంలో ఇరిగేషన్ ఇంజనీరింగ్ అధికారులు దేశ్‌నాయక్, ఎం.వి.రమణారెడ్డి, బి.వి.రమణారెడ్డి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

జనసేన పార్టీలో మత్స్యకారు సోదరులు

విశాలాంధ్ర -కావలి :జనసేన పార్టీ కావలి నియోజకవర్గంలో మత్స్యకార విభాగ ఉపకార్యదర్శి శ్రీను అధ్యక్షతన పలువురు మత్స్యకారులు బుధవారం కావలి నియోజకవర్గం కార్యాలయము లో ఇంచార్జ్ అళహరి సుధాకర్ జనసేన పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సంద ర్భంగా అళహరి సుధాకర్ మాట్లాడుతూ జనసేన పార్టీ మీద రోజురోజుకు ప్రజలలో కావలి నియోజకవర్గం లో మేము చేస్తున్న కార్యక్రమాలకు, ప్రజలకు కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ ప్రజలకు ఎటువంటి సహాయ సహకారాలు కావాలన్న అందిస్తూన్న సందర్భంగా ఆదరణ పెరుగుతుందన్నారు. అధ్యక్షుడికి అత్యంత ఇష్టమైన కులాలలో గంగపుత్రులు ఒకరు కావడము వలన వారు మా నాయకుడు శ్రీను అధ్యక్షతన జువ్వలదిన్నె గ్రామ పంచాయతీ నుండి మా కావలి పార్టీ ఆఫీస్ కు వచ్చి నాతో పార్టీ కండువా కప్పించుకొని చేరడం చాలా సంతోషకరమైన విషయం అని జనసేన తరుపున మా ఉమ్మడి అభ్యర్థి ఎమ్ ఎల్ ఏ తరుపున ప్రతీ ఒక్కరికి అండగా ఉంటూ మా మంచి ప్రభుత్వం ఇంకా మరిన్ని మంచి కార్యక్రమాలు చేస్తూ ప్రజాదరణ పొందుతామన్నారు. చేరిన డి ర్ . రవి, ఏడుకొండలు, రవికుమార్, దాస్, యానాది, బాబు, నాయకులు శివకు అభినందనలు తెలుచున్నాను అని అన్నారు. ఈ కార్యక్రమములో సుధీర్, బాలు, మస్తాన్, శ్రీను పాల్గొన్నారు.

నెల్లూరు జిల్లా టెలికాం అడ్వైజరీ కమిటీ సభ్యునిగా గుర్రం మాల్యాద్రి నియామకం

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : నెల్లూరు జిల్లా టెలికాం అడ్వైజరీ కమిటీ మెంబర్గా గుర్రం మాల్యాద్రిని ఆ శాఖ మంత్రి అధికృతంగా నియమించారు. ఈ సందర్భంగా కందుకూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ నాయకులు గుర్రం మాల్యాద్రికి శాలువాలు కప్పి, మిఠాయిలు తినిపించి శుభాకాంక్షలు తెలియజేశారు. గుర్రం మాల్యాద్రి మాట్లాడుతూ, తనకు టెలికాం బోర్డ్ అడ్వైజరీ కమిటీలో సభ్యునిగా అవకాశం కల్పించిన నెల్లూరు జిల్లా ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డికి, కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు కు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. బోర్డు సభ్యునిగా టెలికాం రంగ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని ఈసందర్భంగా ఆయన చెప్పారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పట్టణాధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, వడ్డేళ్ల రవిచంద్ర, ఉన్నం కొండలరావు, ముచ్చు శ్రీను, చుండూరి ప్రసాదు, మహబూబ్బాషా, అబ్దుల్ రెహమాన్ తదితరులు పాల్గొన్నారు.

రుద్రకోట సచివాలయాన్ని సందర్శించిన కావలి ఎంపీడీవో

విశాలాంధ్ర- కావలి రూరల్ :కావలి మండలం రుద్రకోట గ్రామంలో ఉన్న సచివాలయంను బుధవారం కావలి మండల అభివృద్ధి అధికారి సిహెచ్ శ్రీదేవి సందర్శించారు. సచివాల యంలో సిబ్బంది పనితీరుపై ఆరా తీశారు. హాజరు పట్టికను పరిశీలించారు. ప్రస్తుతం జరుగుతున్న సర్వేలపై ఇక్కడున్న సచివాలయ సిబ్బందికి మరియు కార్యదర్శికి సూచనలు సలహాలు అందజేశారు. ఆ పంచాయతీ పరిధిలో ఉన్న శానిటేషన్ మెటీరియల్ బ్లీచింగ్ పరిశీలించడం జరిగింది. ఎస్ డబ్ల్యూ బిసి షెడ్డు లను సందర్శించి ఎలా మెంటేన్ చేస్తున్నారో సూచనలు సలహాలు ఇవ్వటం జరిగింది. అదేవిధంగా చెన్నయపాలెం సచివాలయంను సందర్శించారు. చిన్నారులు వసతులు బాగున్నాయని, మంచి భోజనం పెడుతున్నారని చెప్పడంతో ఆమె ఆనందం వ్యక్తం చేశారు.ఈ విజిట్ లో రుద్రకోట పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసులు, సచివాలయ సిబ్బంది ఉన్నారు.

మోపాడులో విజయ్ కృష్ణ సేవా ట్రస్ట్ ప్రారంభం

విశాలాంధ్ర- కందుకూరు రూరల్ : మోపాడు గ్రామంలో విజయ్ కృష్ణ సేవ ట్రస్ట్ ప్రారంభించారు. ఈ ట్రస్ట్ కి చైర్మన్ తోకల వెంకటేశ్వర్లు అధ్యక్షతన పూర్వ గురువర్యుల అయినటువంటి కనకదుర్గ కి ట్రస్టు తరుపున జిరాక్స్ మిషన్ అందజేశారు.ఈకార్యక్రమంలో తెలుగు యువత అధ్యక్షులు రావుల రవి నాయకులు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

మహా రాజశ్రీ నెల్లూరు 6వ అదనపు జిల్లా మరియు ఫ్యామిలీ జడ్జి వారి కోర్టులో

FCOP. 249/2024

Madduluru Suresh - petitioner

Vs

Madduluru Alekhya - Respondent

To,

Madduluru Alekhya w/o Suresh D/o Veera raghavulu, Hindu, 35 years, residing at D.No.16/3/600, Back side Sri Chaithanya College, Muthyalapalem, Nellore

నోటీసు

పై నెంబరు గల కేసులో పిటీషనరు మీ నుండి విడాకులు కోరుతూ పిటీషను దాఖలు చేసియున్నందున సదరు విడాకుల పిటీషన్‌లో రెస్పాండెంట్‌కు నోటీసు నిమిత్తం తేది : 20-12-2024 దిన వాయిదా వున్నది. ఆ దినమున ఉదయం 10.30 గంటలకు మీరు గానీ, మీ తరపున వకీలు గానీ, హాజరు కావలెను. లేని యెడల మీ మీద పై తేదీన పై కోర్టు యందు ఈ విషయమై మీ పరోక్షమున తీర్మానించబడును.

సి. హెచ్.జితేంద్ర ఎం.బి.ఏ., ఎల్‌ఎల్‌బి., అడ్వొకేట్, నెల్లూరు

స్థానిక సంస్థలకు 15వ ఆర్థిక సంఘం గ్రాంట్లలో రాష్ట్రానికి అందిన నిధులెన్ని..? : ఎంపీ వేమిరెడ్డి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు :15వ ఆర్థిక సంఘం నిధులలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని స్థానిక సంస్థలకు మొదటి విడత అందించిన నిధులు ఎన్నని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి లోక్‌సభలో ప్రశ్నించారు. నిధులు విడుదల అయిన విషయం వాస్తవం అయితేఆంధ్రప్రదేశ్‌కు విడుదల చేసిన టైడ్, అన్ టైడ్ గ్రాంట్ల వివరాలు తెలియ జేయాలని కోరారు.ఎంపీ వేమిరెడ్డి ప్రశ్నలకు కేంద్ర పంచాయతీ రాజ్ శాఖ సహాయ మంత్రి ఎస్‌పీ సింగ్ భఘేల్ లిఖితపూర్వకంగా సమాధానం ఇచ్చారు. గ్రామీణ స్థానిక సంస్థల కోసం 2024-25 ఆర్థిక సంవత్సరానికి 15వ ఆర్థిక సంఘం సిఫార్సు చేసిన గ్రాంట్ల మొదటి విడతను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి విడుదల చేసినట్లు ఆయన సమాధానం ఇచ్చారు.2024-25 ఆర్థిక సంవత్సరానికి ఆంధ్రప్రదేశ్‌కు 593.26 కోట్లు టైడ్ గ్రాంట్, 395.51 కోట్ల అన్‌టైడ్ గ్రాంట్లను అందించినట్లు వివరించారు.వీటిల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనిజిల్లాపంచాయతీలు,బ్లాక్పంచాయతీలు, గ్రామ పంచాయతీలకు వరుసగా 70%, 15%, 15% నిష్పత్తిలో అందించబడతాయని సమాధానం ఇచ్చారు.

సాయి పేట పంచాయతీలో రెవెన్యూ భూ సమస్యలపై గ్రామసభ

విశాలాంధ్ర - కొండాపురం : మండలం లోని సాయి పేట పంచాయతీ పరిధిలో రెవిన్యూ భూ సమస్య లు ప్రరిస్కరించటం కొరకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలు మేరేకు ఉదయగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే కాకర్ల సురేష్ సూచనలు మేరకు గ్రామసభ నిర్వ హిం చారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్య లో రైతులు పాల్గొని భూ సమస్యల పరిష్కారానికి అర్జీలను తాసిల్దార్లకు అందజేశారు మాజీ జెడ్పిటిసి దామ మహేష్ ఆధ్వర్యంలో తాసిల్దార్‌కు అర్జీలు ఇచ్చి సమస్యలు త్వరత్వరిగా పరిష్కరించేలా చర్యలు జరుగుతున్నాయని అన్నారు. ఈ సందర్భంగా మాజీ జడ్పిటిసి దామా మహేష్,మాట్లాడు తూ గత ప్రభుత్వం రైతులను ఏనాడూ పట్టించుకొన పాపాన పోలేదు.. రైతు లు అధికరుల చుట్టూ చెప్పులు అరిగేటట్టు తిరిగినా ఒక్క సమస్య కూడా పరిష్కరించలేదు అని, కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రైతుల దగ్గరికే అధికారులను పంపించి సమస్యలు పరిష్కరిస్తుంది అని మాట్లాడారు కావున మండలంలోని రైతులందరు ఈ గ్రామసభలు ఉపయోగించుకోవాల్సిందిగా కోరారు.

అభివృద్ధిపై మంత్రుల సమీక్ష..పాల్గొన్న కావలి ఎమ్మెల్యే

విశాలాంధ్ర -కావలి : నెల్లూరు లోని కలెక్టరేట్‌లో పలు శాఖల పనితీరుపై అధికారులతో మంత్రుల సమీక్ష సమావేశంలో కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి పాల్గొన్నారు. నెల్లూరు కలెక్టరేట్‌లోని యస్.అర్.శంకరన్ హాలులో జిల్లాకు సంబంధించిన వివిధ శాఖల అభివృద్ధి కార్యక్రమాలపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. రాష్ట్రన్యాయ,మైనార్టీ శాఖ,జిల్లా ఇన్చార్జి మంత్రి ఎన్.యం. డి. ఫరూక్ రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి పొంగురు నారాయణ,కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి, ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్,జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, జిల్లా యస్.పి. కృష్ణ కాంత్, జాయింట్ కలెక్టర్ కార్తీక్ పాల్గొన్నారు.కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి మాట్లాడుతూ రెవెన్యూ సదస్సుల గురించి గ్రామాల్లో టాంటాం ద్వారా ప్రచారం చేయాలని, నోషనల్ ఖాతాల పరిధిని ఆర్డీవో స్థాయికి తీసుకురావాలని కోరారు. సిజెఎఫ్ఎస్ భూములను రద్దు చేసి ప్రభుత్వ భూమిగా మార్చడం వలన రైతులు ప్రభుత్వం నుంచి వచ్చే రాయితీలు పొందలేకపోతున్నారని చెప్పారు. ఈ సమస్య పరిష్కారానికి చొరవ చూపాలని కోరారు. గతంలో టెండర్లు పిలిచిన రోడ్డు పనులకు కాంట్రాక్టర్లకు నోటీసులు ఇచ్చి పనులు చేపట్టేలా చూడాలని ఆర్‌అండ్‌బి ఎస్ఈని కోరారు. రోడ్లపై వున్న ముళ్ల చెట్లను జంగిల్ క్లియరెన్స్ చేయించాలని, వనసంరక్షణ సమితులను బలోపేతం చేయాలని కోరారు. నరేగా నిధులను నియోజకవర్గాల వారీగా కేటాయించాలని కోరారు.

రైతులకు పెద్దపీట వేస్తున్న కూటమి ప్రభుత్వం

విశాలాంధ్ర-నెల్లూరు సిటీ :రాష్ట్రంలో టిడిపి, జనసేన కూటమి ప్రభుత్వం రైతాంగానికి పెద్దపీట వేసే విధంగా అనేక కార్యక్రమాలు చేస్తూ ఉండని, జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి గును కుల కిషోర్ పేర్కొన్నారు. సర్వేపల్లి, కోవూరు నియోజకవర్గాలలో నూతనంగా సాగు నీటి సంఘాల ప్రతినిధులుగా ఎన్నికైన జనసేన నాయకులకు ఆయన బుధవారం శాలువాలు కప్పి అభినందన తెలియ జేశారు. ఈ సందర్భంగా కిషోర్ మాట్లాడుతూ రైతు కన్నీరు పెట్టని గ్రామీణ భారతం రావాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆశయమని తెలిపారు. ఆయన ఆశయాలకు అనుగుణంగా తాము పని చేస్తున్నామన్నారు. గత వైసిపి ప్రభుత్వం నేటి సంఘాల విషయంలో తుంగలో తొక్కే రీతిలో పాలన సాగించిందని విమర్శించారు. పవన్ కళ్యాణ్ కు రైతుల పట్ల అమితమైన గౌరవం ఉందన్నారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలియజేసేందుకు ఎద్దుల బండి ద్వారా 27 రోజుల పాటు, 760 కిలోమీటర్లు పైగా ప్రయాణాన్ని ఉప ముఖ్యమంత్రి చేశారని తెలిపారు. అలాగే కౌలు రైతుల సమస్యల పరిష్కారానికి ఆయన కృషి చేశారని తెలిపారు. రైతుల కోసం ఎన్నో కార్యక్రమాలు చేసిన ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కిందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు నూనె మల్లికార్జున యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలలా టీచర్ల వినూత్న నిరసన

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు :రాష్ట్రవ్యాప్తంగా గిరిజన గురుకులాల్లో పనిచేస్తున్న అవుట్సోర్సింగ్ టీచర్ల సమ్మె రోజు రోజుకి ఉధృతంగా కొనసాగుతున్నది. నెల్లూరు నగరంలో స్థానిక పొదలకూరు రోడ్డులో ఉన్న గిరిజన గురుకుల పాఠశాల గేట్ వద్ద విద్యార్థులకు పాఠాలు చెబుతూ నల్ల బట్టలు ధరించి నిరసన తెలిపారు.అనంతరం ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ , పిడిఎస్‌యు విద్యార్థి సంఘాలు, విద్యార్థులు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థి సంఘం నాయకులు షేక్ మస్తాన్ షరీఫ్,హర్ష, సునీల్,నరేంద్రలు మాట్లాతు రాష్ట్రవ్యాప్తంగా గిరిజనసంక్షేమ గురుకుల పాఠశాలలా టీచర్ల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. నెల రోజుల నుండి క్లాసులు జరగక విద్యార్థులుతీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటుంటే ప్రభుత్వం చోద్యం చూడడం ఆశ్చర్యం కలిగిస్తుందని అన్నారు. టీచర్లు అడుగుతున్న నాయ్యమైన సమస్యలుతక్షణమే పరిష్కరించడానికి తగు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. టీచర్లు లేకపోవడంతో విద్యార్థులు అందరూ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ప్రత్యేకించి పదో తరగతి విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారినదని అన్నారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ మౌనం వీడాలని డిమాండ్ చేశారు.విద్యార్థులు ఇబ్బందులు ఆలోచించండి. అలా కాని పక్షంలో విద్యార్థి సంఘాల ఐక్యంగా కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి టీచర్స్ సమస్యలు పరిష్కారానికి తగు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు తార, కేవీ రమణ నాయకులు బుజ్జమ్మ,రాజ్యలక్ష్మి,అనిత,మహమ్మదా, సుభహాని, శ్రీనివాసులు,సునీల్,క్రిష్ణ,శివయ్య, భరత్ తదితరులు పాల్గొన్నారు.

గ్రంధికి తటవర్తి ఘన నివాళి

విశాలాంధ్ర -కావలి :నెల్లూరు జిల్లాబీ కావలి మాజీ మున్సిపల్ చైర్మన్,మాజీ ఏఎంసీ చైర్మన్,ఆర్యవైశ్య ముద్దుబిడ్డ, స్వర్గీయ గ్రంధి యానాదిశెట్టి ప్రథమ వర్ధంతి పురస్కరించుకుని కావలి మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు తటవర్తి రమేష్ ఆధ్వర్యంలో తన కార్యాలయం నందు ఏర్పాటుచేసిన గ్రంధి యానాదిశెట్టి చిత్రపటాన్ని ఆర్యవైశ్యసంఘం సభ్యులు, కిరాణా మార్చంట్ అసోసిషన్ అధ్యక్షులు బల్సా ప్రసాద్, మిత్రులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా కావలి మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు తటవర్తిరమేష్ ఆర్యవైశ్య ప్రముఖులు మాట్లాడుతూ కావలి ప్రజలకు అనేక సేవలు అందించి ఆర్యవైశ్యలకు గొప్ప పేరు తెచ్చిన మహనీయుడు అని కొనియాడారు.ప్రజా సేవకై నిరంతరం పాటుపడిన వ్యక్తని అన్నారు.సహాయం అని కోరిన కుల మత బేధాలు తావుఇవ్వకుండా అందరికి సహాయసహకారాలు అందించే వ్యక్తి అని, ఎమ్మెల్యే కావ్య క్రిష్ణా రెడ్డి ఆధ్వర్యంలో త్వరలో గ్రంధియానాది శెట్టి కాంస్య విగ్రహం కావలి లో ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.30 ,40 సంవత్సరాల ఆయన రాజకీయ జీవితం ప్రజలకు అంకితం చేశారన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ తటవర్తి వాసు,అధ్యక్షులు తడవర్తి రమేష్, కార్యదర్శి ఓరుగంటి రామకృష్ణ, పానుగంటి వెంకటేశ్వర్లు చెన్నా కొండలరావు, నందకిషోర్, పేరూరు శంకర్,అచ్యుత శ్రీకాంత్, బల్సా ప్రసాద్, సువర్ణ హెూమ్ నీడ్స్ శ్రీనివాసులు, మొగలపల్లి రాజా, మునగనూరు తిరుపాలు, గాదం శెట్టి వంశీ,పెటేటి రమణ,సోమిశెట్టి బ్రహ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

వరిలో ఆరోగ్య వంతమైన నారుమూడి

విశాలాంధ్ర-గుడ్లూరు : మండలంలోని నాయిడు పాలెం (కృష్ణాపురం), చినలాటరపి రైతు సేవా కేంద్రాల పరిదిలోని గ్రామాలలో మండల వ్యవసాయ అధికారి బి. రవికుమార్ అధ్యక్షతన పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. వ్యవసాయ శాఖ మరియు అనుబంధ రంగాలు పొలం పిలుస్తోంది వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు వ్యవసాయ విస్తరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పొలం పిలుస్తోంది కార్యక్రమంలోవరిలో ఆరోగ్యవంతమైన నారుమడి గురించి వివరిస్తూ ఆరోగ్యవంతమైన నారుమడి పెంచడానికి 25 కేజీల విత్తనం తీసుకొని లీటరు నీటికి 1 గ్రాము కర్బండజమ్ కలిపి ఆ ద్రావణంలో 24 గంటలు విత్తనాన్ని నానబెట్టి, మండెకట్టి మొలకవచ్చిన విత్తనాన్ని సిద్ధపరచిన పొలములో చల్లాలి. 4 కేజీల యూరియా ,4 కేజీల సింగల్ సూపర్ పాస్ఫేటు, 1.6 కేజీల మూరెట్ ఆఫ్ పొటాష్ 5 సెంట్ల నారు మడికి చల్లాలి. 5 సెంట్ల నారుమడికి 800 గ్రాముల కార్బోఫ్యూరాన్ గుళికలు నాటాడానికి ఒక వారం ముందు నరుమడిలో చల్లాలన్నార్ను కార్యక్రమంలో గ్రామ సర్పంచులు, నాయకులు గ్రామ వ్యవసాయ ఉద్యాన సహాయకులు పి.గీత, జి.జగదీష్, రైతులు పాల్గొన్నారు.

ఎరువుల దుకాణాల తనిఖీ

విశాలాంధ్ర-ముత్తుకూరు : మండల పరిధిలోని పలు ఎరువుల, రసా యనిక పురుగుమందుల దుకాణాలను మండల వ్యవసాయ అధికారి జోత్స్నారాణి, ఇందుకూరుపేట వ్యవసాయ అధికారి ఈరోజు రఘునాథరెడ్డిలు బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పలు దుకాణదారులతో మాట్లాడుతూ ముత్తుకూరు మండలంలోని ఎరువుల షాపులను తనిఖీ చేయడం జరిగిందన్నారు. ఎరువుల డీలర్లు వారి యొక్క లైసెన్సుల యందు ఎరువులను సరఫరా చేసే కంపెనీల ఉత్పత్తులను ఫారం ద్వారా పొందుపరచుకోవాలన్నారు. ఎరువులను ఎమ్మార్పీ రేట్లకే విక్రయించాల్సి ఉంటుందని , రైతు పాస్ పుస్తకంలో ఉన్న విస్తీర్ణం బట్టి బయోమెట్రిక్ ఆధారంగా వేలిముద్ర వేయించుకొని ఎరువులను పంపిణీ చేయాల్సి ఉంటుందని తెలియజేశారు. అలా లేనిచో ఎరువుల చట్టం 1985 ప్రకారము ఎరువుల డీలర్లపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం ఎలక్ట్రానిక్ మిషన్ ద్వారా నిల్వ ఉన్న ఎరువులు, భౌతికంగా నిల్వ ఉన్న ఎరువులను పరిశీలించారు. అలాగే రైతులకు ఎప్పటికప్పుడు ఎరువులను అందుబాటులో ఉంచాలని సూచించారు.

మర్రిపాడులో ఘనంగా దివ్యాంగుల దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర -మర్రిపాడు : ప్రపంచ దివ్యాంగుల దినోత్సవ వేడుకలను మర్రిపాడు మండల విద్యాశాఖ కార్యాలయంలో బుధవారం ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకలకు మండలంలోని దివ్యాంగులు వారి తల్లిదండ్రులతో కలిసి హాజరయ్యారు.ఈ సందర్భంగా దివ్యాంగులకు ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. దివ్యాంగులచే ప్రదర్శించబడ్డ సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మండల అభివృద్ధి అధికారి నాగేశ్వర వర ప్రసాద్ మాట్లాడుతూ దివ్యాంగులలో ఎన్నో అంతర్గత శక్తులు ఉంటాయని,వాటిని వెలిగితేయడానికి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి-1 జ్యోతి,మండల విద్యాశాఖాధికారి-2 ధనలక్ష్మి, ఎం.ఆర్.జీ రాజేంద్రకుమార్,ఫిజియోథెరపిస్ట్ రఫీ,మర్రిపాడు ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు నాగరాజు,మర్రిపాడు ఎస్సీ కాలనీ ప్రధానోపాధ్యాయులు సుధాకర్,ఐఈఆర్టీ ఉపాధ్యాయులు అనిత,విజయలక్ష్మి, సీఎంఆర్టీ లు కస్తూరయ్య,శ్రీనివాసులు,మండల విద్యాశాఖ కార్యాలయ సిబ్బంది జీ. శ్రీనివాసులు,కే. శ్రీనివాసులు,తల్లిదండ్రులు,దివ్యాంగ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

రైతుల సమస్యలు పరిష్కరించేందుకే రెవెన్యూ సదస్సులు

విశాలాంధ్ర-జలదంకి : రైతన్నలకు సంబంధించిన భూమి సమస్యలను పరిష్కరించేందుకే ప్రభుత్వం రెవెన్యూ సదస్సులను ప్రవేశపెట్టిం దని టిడిపి జలదంకి మండల పార్టీ అధ్యక్షులు పులుగుంట మధు మోహన్ రెడ్డి స్పష్టం చేశారు. బుధవారం జలదంకి సచి వాలయంలో జరిగిన రెవెన్యూ సదస్సులో ఆయన ముఖ్యఅతిథిగా హాజర య్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రీసర్వేలో జరిగిన అవకతవకలు సరిదిద్దడమే ముఖ్య ఉద్దేశమని, అలాగే రైతులు తమ భూములకు సంబంధించిన ఏ సమస్య ఉన్నా కూడా అర్జీ రూపంలో అధికారులకు అందజేయాలని, నిర్ణీత కాలంలో పరిష్కారం అవుతుం దన్నారు. తాసిల్దార్ ప్రమీల మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని రైతన్నలకు సూచించారు.ఈ కార్యక్రమం లోప్రత్యేక అధికారి ఎస్.మాధవ రావు,ఆర్ఐ శ్రీజ,ఉప సర్పంచ్ కూర పాటి మాలకొండారెడ్డి, విఆర్ఓలు గిరిధర్ రెడ్డి,మాలకొండయ్య, రెవిన్యూ సిబ్బంది,రైతులు పాల్గొన్నారు.

నెల్లూరు జిల్లా టెలికం అడ్వైజరీ కమిటీ ఏర్పాటు

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : నెల్లూరు జిల్లా టెలికం అడ్వైజరీ కమిటీకి కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ఈ మేరకు కేంద్ర కమ్యూనికేషన్స్ శాఖమంత్రి జ్యోతిరాధిత్య సిండియా ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లాస్థాయిలో టెలికం అడ్వైజరీ కమిటీ ఏర్పాటుకు వివిధ నియోజకవర్గాల నుంచి పలువురి పేర్లను నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు చేశారు. ఈ సిఫార్సులకు కేంద్ర మంత్రి ఆమోదం తెలుపుతూ సంబంధిత ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లా టెలికం అడ్వైజరీ కమిటీకి ఎంపీ వేమిరెడ్డి ఛైర్మన్‌గా వ్యవహరించనున్నారు.జిల్లా టెలికం అడ్వైజరీ కమిటీ సభ్యులుగా ఆత్మకూరు నియోజకవర్గం మర్రిపాడు మండలానికి చెందిన కటారి రమణయ్య, కందుకూరు నియోజకవర్గం వలేటివారిపాలేనికి చెందిన గుర్రం మాల్యాద్రి, నెల్లూరు రూరల్, శ్రీహరి నగర్‌కు చెందిన బొప్పూరు ప్రసాద్, కావలి నియోజకవర్గానికి చెందిన కుట్టుబోయిన బ్రహ్మానందం, నెల్లూరు సిటీకి చెందిన ఏటూరి రమేష్ బాబు, కోవూరు నియోజకవర్గం ఇందుకూరుపేటకు చెందిన ముంగర గోపాల్, ఉదయగిరి నియోజకవర్గం కొండాపురం మండలానికి చెందిన తాటికొండ అనూష, నెల్లూరు రూరల్ కు చెందిన వేదనపర్తి సురేంద్ర రెడ్డి ఎంపికయ్యారు. టెలికం అడ్వైజరీ కమిటీ సభ్యులుగా ఎన్నికవడంపై సభ్యులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డికి ప్రత్యేక ధన్య వాదాలు తెలియజేశారు.ఎంపీసహకారంతో టెలికంఅభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తామన్నారు.

అక్కరాజువారి కండ్రికగ్రామస్తులు తాసిల్దార్ కార్యాలయమువద్ద ఆందోళన

విశాలాంధ్ర-బిట్రగుంట: తమగ్రామానికిఆనుకునిఉన్న ఈనాం, అటవీభూములను ప్రభుత్వ పెద్దల సహకారంతో కొందరు భూకబ్జాదారులు ఆక్రమించుకుని సాగుచేసేందుకు ప్రయత్నం చేస్తున్నారని, అడ్డుకొని ఇదెక్కడి న్యాయమని ప్రశ్నించిన గ్రామస్తులపై రౌడీలు, పోలీసులతో భయభ్రాంతులకు గురిచేస్తున్నారని, తక్షణంవారిని ఆ పొలాల నుండి బయటకు పంపి ఎంతో కాలంగా సాగు చేసుకుంటున్న గ్రామరైతులకు న్యాయంచేయాలనిబుధవారం అక్కరాజు వారికండ్రిక రైతులు,మహిళలు బోగోలుతాసిల్దార్ కార్యాలయంఎదుటబైఠాయించి ఆందోళన చేపట్టారు.ఈ సందర్భంగావారుమాట్లాడుతూఈనాం భూములనుఆక్రమిస్తున్న కబ్జాదారులు, నకిలీరిజిస్ట్రేషన్ పత్రాలుచూపిస్తున్నారని, వందల సంవత్సరాలనుండిసాగుచేస్తున్న తమ భూములకు కనీసం అడంగల్ నమోదుకూడాలేదని, వారి భూములకుమాత్రంరిజిస్ట్రేషన్ పత్రాలు ఏవిధంగా వస్తాయని ప్రశ్నించారు? పశువులు మేపుకునేందుకువెళుతున్న మహిళలను భయభ్రాంతులకు గురిచేస్తూ క్షుద్రపూజలు చేస్తున్నారని, మద్యంసేవిస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారనిఆరోపించారు. అనంతరం పోలీసులరంగప్రవేశం తో డిప్యూటీతాసిల్దార్ కువినతి పత్రంసమర్పించారు.ఈ కార్యక్రమానికి అక్కరాజువారి కండ్రిక గ్రామస్తులు,మహిళలు భారీగా తరలివచ్చారు.

కొండారెడ్డి దంత వైద్యశాలలో ఉచిత వైద్య శిబిరం

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు :డాక్టర్ కొండారెడ్డి దంత వైద్యశాలలో 54వ వార్షికోత్సవం సందర్భంగా ఉచిత కన్సల్టేషన్, డెంటల్ ఎక్సరే పై 50% రాయితీ , అన్ని రకముల దంత చికిత్సలపై 20% డిస్కౌంట్ కల్పిస్తున్నట్లు డాక్టర్ జి. దివ్య రెడ్డి తెలిపారు. బుధవారం నెల్లూరు జిల్లా జర్నలిస్ట్ భవన్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో డాక్టర్ దివ్యరెడ్డి మాట్లాడుతూ నగరంలో ప్రముఖ దంత వైద్యశాల అయినటువంటి డాక్టర్ కొండారెడ్డి దంత వైద్యశాల ఏర్పడి 54 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా నెల్లూరు నగరంలోని చిల్డ్రన్స్ పార్క్ రోడ్ లో ప్రారంభించబడిన డాక్టర్ కొండారెడ్డి డెంటల్ స్టూడియోలో ఉచిత కన్సల్టేషన్ ను డిసెంబర్ 31వ తేదీ వరకు అందుబాటులో ఉంటుందని తెలిపారు. అదేవిధంగా జర్నలిస్టులకు 50% రాయితీ కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు.డాక్టర్ కొండారెడ్డి డెంటల్ స్టూడియోలోఅన్ని రకములైన అత్యాధునిక దంత వైద్య సేవలను సామాన్య ప్రజలకు అందుబాటు ధరలకే అందిస్తున్నట్లు తెలిపారు. నెల్లూరు జిల్లా ప్రజలుఈవైద్యశిబిరాన్నివినియోగించుకోవాలని సూచించారు. ప్రతి రోజు ఉదయం 10 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు, ఆదివారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు డాక్టర్లు అందుబాటులో ఉంటారని తెలిపారు. ఈ సమావేశంలో డాక్టర్ జి మనోజ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

డివిజన్ల వారీగా రెవెన్యూ వసూళ్లను వేగవంతం చేయండి : కమిషనర్

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు :నగరపాలక సంస్థకు చెల్లించాల్సిన ఆస్తి పన్ను, ఖాళీ స్థలాల పన్ను, తాగు నీటి కుళాయి పన్నుల వసూళ్లను డివిజన్ల వారీగా వేగవంత చేయాలని కమిషనర్ సూర్య తేజ అధికారులను ఆదేశించారు. పారిశుధ్య నిర్వహణ పనుల పర్యవేక్షణలో భాగంగా స్థానిక మూడవ డివిజన్ వెంగళ్ రెడ్డి నగర్ తదితర ప్రాంతాలలో కమిషనర్ బుధవారం పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రణాళిక బద్దంగా పన్నుల వసూళ్ల ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. డివిజన్ పరిధిలోని అన్ని ఖాళీ స్థలాలను గుర్తించి వాటి యజమానులకు నోటీసులను జారీ చేయాలని సూచించారు. మొండి బకాయి దారులను, అనధికార కుళాయి కనెక్షన్లు కలిగిన వారిని గుర్తించి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనధికార భవన నిర్మాణాలు, అనుమతులు లేకుండా ఎలాంటి కట్టడాలు జరగకుండా పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని, నిబంధనలు ఉల్లంఘించిన భవనాలకు నోటీసులు జారీ చేయాలని కమిషనర్ ఆదేశించారు. స్థానికంగా ఉన్న డ్రైన్ కాలువల నిర్మాణం, రోడ్ల మరమ్మత్తు పనులు వేగవంతం అయ్యేలా చర్యలు తీసుకోవాలని కమిషనర్ సూచించారు. స్థానికంగా ఉన్న వీధి కుక్కలను గుర్తించి వాటికి వాక్సినేషన్ శస్త్ర చికిత్సలు చేయించి తిరిగి

జనావాసాల్లోకి విడిచిపెట్టాలని, పశువులు రోడ్లపై సంచరించకుండా చర్యలు తీసుకోవాలని, పందులు జనావాసాలలో తిరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ ప్రజారోగ్య శాఖ, ఇంజనీరింగ్ విభాగం అధికారులు, పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు, రెవెన్యూ విభాగంఅధికారులు,సచివాలయకార్యదర్శులు పాల్గొన్నారు.

శ్రీ సాయి చారిటబుల్ ట్రస్ట్ మహిళకు కుట్టు మిషన్ల వితరణ

విశాలాంధ్ర -కావలి :నెల్లూరు జిల్లా కావలి పట్టణంలో..శ్రీ సాయి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కుట్టు శిక్షణ పూర్తి చేసుకున్న మహిళకు కుట్టు మిషను వితరణ. ప్రవాస భారతీయులు(యూస్‌ఏ)అయిన కన్నేగంటి చంద్ర సతీమణి మంజుల సహకారంతో.. వారి తల్లిదండ్రులు(కన్నేగంటి సామ్రాజ్యం, వెంకటనారాయణ) పేర్లు మీద ఈ రోజు కుట్టు శిక్షణ పూర్తి చేసుకున్న మహిళకు కుట్టు మిషను ఒకటవ పట్టణ యస్ఐ.జమాల్ ఖాన్ ఆధ్వర్యంలో అందించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన యస్ఐ జమాల్ ఖాన్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో... కుట్టు శిక్షణ పొందుతున్న మహిళలు పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా య స్ ఐ.జమాల్ ఖాన్ మాట్లాడుతూ జీవనోపాధి పొందేందుకు కుట్టు మిషన్లు ఎంతో ఉపయోగపడతాయని ఆ బాటలో వారికి ఉచితంగా శిక్షణ ఇస్తూ కుట్టు మిషన్లు కూడా అందజేయడంలో శ్రీ సాయి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకురాలు పొన్నగంటి మాధవి సఫలీకృతురాలు అయిందని అభినందించారు.భవిష్యత్తులో ట్రస్ట్ వ్యవస్థాపకురాలు మాధవి మహిళలకు మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించాలని ఆకాంక్షించారు. ఇలాంటి కార్యక్రమాలకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. గత ఆరు సంవత్సరాలుగా దాదాపు వెయ్యి మందికి ఉచితంగా శిక్షణ ఇవ్వడమే కాక దాదాపు 500 మందికి పలువురు సౌజన్యంతో కుట్టు మిషన్లు అందజేశామని .. చంద్ర సహకారంతో కుట్టు మిషను అందించడం చాలా సంతోషంగా వుందని శ్రీ సాయి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పొన్నగంటి మాధవి అన్నారు..ఈ రోజు జమాల్ ఖాన్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని శ్రీ సాయి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పొన్నగంటి మాధవి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కుట్టు శిక్షణ పొందుతున్న మహిళలు బి.సి ఐక్యతా భవన్ ప్రధాన కార్యదర్శి వరప్రసాద్, శ్రీ సాయి ట్రస్ట్ బాధ్యులు కమల్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

జలదంకి మండలంలో ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ముమ్మర పర్యటన

విశాలాంధ్ర-జలదంకి :ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ బుధవారం జలదంకి మండలంలో ముమ్మరంగా పర్యటించారు. జలదంకిలో జరిగిన నిమ్మకాయల చినమ్మలకొండయ్య ఉత్తర క్రియలకు హాజరై వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఇటీవల శ్రీకాళహస్తిలో రోడ్డు ప్రమాదంలో మరణించిన జలదంకి మండలం టీడీపీ మాజీ బూత్ కమిటీ సభ్యులు చంద్రమౌళి కుమార్తె వాళ్ళ ఇంటికి వెళ్లి పరామర్శించారు.ప్రభుత్వం తరు పున రావాల్సిన ఇన్సూరెన్సు అన్ని తాను దగ్గర ఉండి చూసుకుంటానని హామీ ఇచ్చారు. జలదంకిలో జరిగిన రెవెన్యూ సదస్సులో ఆయన పాల్గొని రైతన్నల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని తాసిల్దార్ ప్రమీలను ఆదేశించారు. ప్రజల వద్ద నుంచి అర్జీలు స్వీకరించి, వాటిని రెవెన్యూ అధికారులకు అందజేసి పరిష్కరించాల్సిందిగా రెవెన్యూ సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు.ఈ కార్యక్రమం లొ కాకర్ల ట్రస్ట్ సీఈఓ కాకర్ల వెంకట్ ,మాజీ జలదంకి వైస్ ఎంపీపీ తలపనేని మధుసూదన్ రావు, మాజీ రైతు సంఘం అధ్యక్షులు కొల్లా రాధాకృష్ణ , పంచాయతీ ఉప సర్పంచ్ కూరపాటి మాలకొండారెడ్డి, గంటా అశోక్, ఎగూరి రఘు, జనసేన నాయకులు నిమ్మలపల్లి రామ చైతన్య, రఘు, మనోహర్, బీజేపీ స్టేట్ నాయకులు హనుమా రెడ్డి, శ్రీనాథ్ రెడ్డి, కిషోర్ రెడ్డి పాల్గొన్నారు.

నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాస్ రెడ్డికి కావ్య కృష్ణారెడ్డిశుభాకాంక్షలు

విశాలాంధ్ర -కావలి : నెల్లూరు నూడా కార్యాలయంలో నెల్లూరు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేసిన కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి.కికావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి జిల్లా అభివృద్ధిలో కీలకపాత్ర పోషించాలని శుభాకాంక్షలు తెలియచేశారు.

నలంద ఈ టెక్నో పాఠశాలలో ఫుడ్ ఫెస్టివల్

విశాలాంధ్ర -కావలి: కావలిలోని నలంద ఈ టెక్నో పాఠశాలలో ఫుడ్ ఫెస్టివల్ 2024 కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ముందుగా అమ్మకు వందనం కార్యక్రమాన్ని నిర్వహించి విద్యార్థులు వారి మాతృ మూర్తులకు పాదాలు కడిగి నమస్కారం చేసుకున్నారు. అనంతరం విద్యార్థుల మాతృ మూర్తులు తయారు చేసిన రుచికరమైన ఆహార పదార్థాలను స్టాల్స్ లో ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో న్యాయ నిర్ణేతగా డాక్టర్ శివ ప్రసాద్ పాల్గొన్నారు. వీరు మాట్లాడుతూ పిల్లలకు పౌష్టిక ఆహారం అందించాలని, పిల్లలు మారం చేసినా జింక్ ఫుడ్స్ ను అలవాటు చెయ్యొద్దని అన్నారు. జంక్ ఫుడ్స్ వలన కలిగే నష్టాలను తెలియచేశారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో నలంద విద్యా సంస్థలు ఛైర్మెన్ మజ్ హర్, డైరెక్టర్లు వసీం, ఫహీం, ప్రిన్సిపాల్ ఫరిధా బేగం, ఉపాధ్యాయుని,ఉపాధ్యాయులు ,విద్యార్థులు వారి మాతృ మూర్తులు పాల్గొన్నారు.

రోడ్డు ఆక్రమణలో గోడ కూల్చివేత

విశాలాంధ్ర -నెల్లూరు టౌన్ : నెల్లూరు 37వ డివిజన్ రామ్ నగర్ మూడవ వీధి లోని ఆక్రమణలను బుధవారం తొలగించారు. రోడ్డును ఆక్రమిస్తూ ఇంటి ప్రహరీ గోడ నిర్మాణం జరుగుతున్నట్లు గతంలో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో స్థానికులు కమిషనర్ కు ఫిర్యాదు చేసి ఉన్నారు. అందుకు స్పందించిన కమిషనర్ నోటీసులు జారీ చేయాలని టౌన్ ప్లానింగ్ విభాగం సిబ్బందిని ఆదేశించారు. నోటీసులు జారీ చేసి సర్వే రిపోర్ట్ పరిశీలించిన అనంతరం అక్రమ నిర్మాణంగా నిర్ధారిస్తూ ప్రహరీ గోడ నిర్మాణాన్ని జెసిబి ల సహా యంతో కూల్చివేశారు. ఈ కార్యక్రమంలో పోలీసు శాఖ సిబ్బంది, ప్రణాళిక విభాగం ఏసీపి, ఆక్రమణల తొలగింపు బృందాలు పాల్గొన్నారు.